

# ప్రజాజ్యోతి

## నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

మంగళవారం | 2 | ఏప్రిల్ | 2024 పేజీలు: 10

## జాతరలు సంస్కృతి, సాంప్రదాయాలకు, ఐకమత్యానికి చిహ్నాలు

ఎమ్మెల్యే బిఎల్ఆర్

2



# కష్టాల్లో రైతులు... ఒక్కటైన మిల్లర్లు



**ధరలు తగ్గించిన మిల్లర్లు..**
**మిల్లర్లు రైతులపై దురుసుగా ప్రవర్తిస్తున్నా పట్టించుకోవడం లేదు**
**ధాన్యం విక్రయించడం కోసం వచ్చిన రైతులు.. క్యూలో ట్రాక్టర్లు నిలిపిన రైతులు**

నిడమనూరు, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి) : ఆరుగాలం శ్రమించి పండించిన పంటలు ధాన్యం మిల్లర్లు తరలిస్తే కొనుగోళ్లు చేయకుండా కొర్రిలు పెడుతున్నారు.పంటలు చేతికొచ్చాయంటే రైతులు ఆనందంలో ఉండాల్సింది ..పోయి రైతులకు కష్టాలు మొదలవుతున్నాయి. కష్టపడి పండించిన పంటను విక్రయించుకోవడానికి రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది.నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో ఆసియా ఖండంలోనే రెండవ స్థానంలో రైస్ మిల్లులు ఉన్నాయి. అయినా డివిజన్ పరిధిలోని రైతులకు మాత్రం కష్టాలు తీరడం లేదు. పంటలు కొనుగోలు చేసే సమయంలో మిల్లర్లంతా సిండికేట్ గా మారి ఒక్కటవుతున్నారు. ధాన్యం కొనుగోలు తక్కువ ధరకు చేస్తున్నారు. అంతేకాకుండా అన్ని మిల్లులలో ధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్ల రైతులు కొన్ని మిల్లుల వద్ద ట్రాక్టర్లు క్యూ లో పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. యాసంగి (రబీ)సీజన్ లో వరి కోతలు ప్రారంభమైనప్పటి నుంచి రైతులు మిల్లుల వద్ద ధాన్యం ట్రాక్టర్లుతో బారులు తీరాల్సివస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు.వరి కోతలు ప్రారంభమైన నాటినుండి నేటివరకు రైతులు ఏదో ఒక మిల్లు వద్ద

..మిగతా 2లో

## మొదటి రోజు శిక్షణకు 1188 మంది హాజరు

ఎన్నికల విధులు, బాధ్యతలు పారదర్శకంగా నిర్వహించాలి
శిక్షణకు హాజరు కానీ సిబ్బంది
రెండో రోజు శిక్షణలో తప్పక పాల్గొనాలి
జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు

2





2

## క్రీడలతో మానసిక ఉల్లాసం.. శారీరక దారుఢ్యం

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

## వీగిన అవిశ్వాసం... నెగ్గిన ఎంపీపీ గుత్తా ఉమాదేవి..

అవిశ్వాసానికి 8 మంది మాత్రమే హాజరు...
అవిశ్వాసం వీగిపోయింది..
ఆర్డీవో శేఖర్ రెడ్డి

10





# క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం

## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

చౌటుప్పల్ ఏప్రిల్ 1( ప్రజా జ్యోతి) క్రీడలు శరీరదారుఢ్యంతో పాటు మానసికోల్లాసానికి దోహదపడతాయని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చౌటుప్పల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు సోమవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరైనారు. టోర్నమెంట్ స్పాన్సర్ జెడ్పీటీసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి, చౌటుప్పల్ పురపాలక సంఘం చైర్మన్ వెన్ రెడ్డి రాజు,పబ్బు రాజు గౌడ్ సహకారం తో అందించిన ప్రథమ బహుమతి రూ. 1లక్ష, ద్వితీయ బహుమతి రూ. 50 వేల రూపాయలను కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మాన సిక ఉల్లాసం, ఆరోగ్యం లభిస్తుందన్నారు.క్రీడాకారులు గెలుపోటములను ఒకే



విధంగా తీసుకుని క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు.క్రీడల అభి వృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తాడూరు వెంకటరెడ్డి సింగిల్ విండో చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్,ఎంపీపి నారాయణపురం గుత్తా ఉమ ప్రేమ్ చందారు రెడ్డి, దండు మల్కాపురం మాజీ సర్పంచ్ పబ్బు రాజు గౌడ్, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సూర్వి నరసింహ గౌడ్, అంతటి బాలరాజ్ గౌడ్,కాసర్ల శ్రీనివాస్ రెడ్డి ,సందగల్ల సతీష్ గౌడ్,శ్రీనివాస్ రావు,సూరిగి రాజు బ్లాక్ కాంగ్రెస్ ఎస్ సి సెల్ అధ్యక్షులు ఉదరి నర్సింహా,బొబ్బిల్ల మురళి, పందుల రాజేష్ గౌడ్ ,రావుల స్వామి,మొగుదల రమేష్ గౌడ్,ఇప్ప వెంకటేష్,చామకూర యాదయ్య, బత్తుల లింగస్వామి, సురిగి శ్రీనివాస్ గౌడ్ మాధగోని శేఖర్ గౌడ్, రాచకొండ భార్గవ్ ,తొర్పునూరి రవి గౌడ్ కళ్లెం దయాకర్ రెడ్డి,బండమీది వెంకటేష్, పబ్బు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టాల్లో రైతులు... ఒక్కటైన మిల్లర్లు



మొదటి పేజీ తరువాయి...

ధాన్యం ట్రాక్టర్లుతో రైతులు బారులు తీరాల్సి వస్తుందని రైతులు అధికారులు పట్టించుకోకపోవడం వల్లనే మిల్లర్లు రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. చివరి దశకు పరిస్థితుల్లోనే ధాన్యం ట్రాక్టర్లు క్యూలో పెట్టాల్సి వస్తుంది.

ధాన్యం విక్రయించుకోవడానికి రోజుల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రెండు రోజుల క్రితం ఓ రైతు ధాన్యం ట్రాక్టర్లుతో తుంగపాడు(మహా విష్ణు) మిల్లుల వద్ద వెళ్లగా మిల్లు గుమస్తా ధాన్యం షాపిల్ చూసి మీ ధాన్యం పూర్తిగా "డ్రై"అయినాయి. మేము డ్రై ధాన్యం కొనుగోలు చేయడంలేదు ఇక్కడి నుంచి వెళ్లిపోండి...ఆ రైతు ప్రక్కన ఉన్న మరోక మిల్లు (వంశీ సాయి)మిల్లులోకి వెళ్లగా మిల్లు గుమస్తా ధాన్యం షాపిల్ చూసి మీ ధాన్యం పూర్తిగా "డ్రై"అయినాయి.డ్రై ధాన్యం కొనుగోలు చేయడం లేదు..మా మిల్లులో మహేంద్ర చింట్లు ,పూజ రకం ధాన్యం మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నాము.మీ ధాన్యంలో పూర్తి తాలు ఉన్నది...మేము కోనుగోలు చేయడం లేదు...ఆ రైతు ఆందోళన చెందాడు...కొద్దిసేపటి తరువాత ఆ రైతు మిల్లు గుమస్తా వద్దకు వెళ్ళి ధర తక్కువైన సరైన తీసుకోండి.. అని కోరగా మాకు అసలు మీ ధాన్యం వద్దు ఇక్కడి నుంచి ట్రాక్టర్ తీసుకెళ్ళండి...అంటు రైతుపై మండిపడ్డారు . వెంటనే ఆ రైతు మరో తెలిసిన రైతు ద్వారా మరో మిల్లు యజమాని తో మాట్లాడి తక్కువ ధరకైన ధాన్యం కొనుగోలు చేసుకోండి అని కోరగా తీసుకురండి మేము కోనుగోలు చేసుకుంటామని చెప్పి ధాన్యం దిగుమతి చేసుకోవడంతో రైతు కొద్దిపాటి ఉపశమనం చెందాడు. ఇలా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న మిల్లలును సివిల్ సప్లయ్ అధికారులు స్పందించి వెంటనే ఆ మిల్లు గుమస్తా, యజమానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈవిషయాన్ని



రైతు"ప్రజాజ్యోతి" కి గోడును తెలియజేశారు . రైతులను ఇబ్బందులు పెడుతున్న మిల్లర్లుపై సివిల్ సప్లయ్ అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే సన్న రకం ధాన్యం క్వింటాకు రూ. 2,300-రూ2,500 లు ధర ఉంటే రూ. 2000 చెల్లించిస్తున్నారు. కానీ ప్రస్తుతం ధాన్యం కోతలు పెరుగుతుండగా ధరలు మాత్రం తగ్గించారు. కేవలం క్వింటా ధర రూ. 2000 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారు. ఇదేమిటని రైతులు అడిగితే ధాన్యంలో తేమ, పచ్చి గింజలు ఎక్కువగా ఉన్నాయని సాకు చెబుతున్నారు. అంతకంటే ఎక్కువ రైతులు అడిగితే మా మిల్లులో మీ ధాన్యం కొనుగోలు చేయమని కరాకండిగా చెప్పే పరిస్థితులు వచ్చాయి. దాంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో తక్కువ ధర అయినా ధాన్యం విక్రయించుకుంటున్నారు. వరి కోతలు షురూ అయిన సమయంలోనే రైతుల పరిస్థితులు ఇలా ఉంటే మరో వారం రోజుల్లో వరి కోతలు పూర్తి కానున్న సమయంలో కూడా ఇంకా ధరలు తగ్గించే అవకాశం ఉంది. ప్రభుత్వం సన్నధాన్యం కొనుగోలు చేయకపోవడం వల్లనే రైతులు మిల్లుల వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిల్లర్లు సిండికేట్‌గా మారి ప్రతి ఏటా రైతులను దోచుకుంటున్నారని పలువురు రైతులు పేర్కొంటున్నారు.

# మొదటి రోజు శిక్షణకు 1188 మంది హాజరు

**ఎన్నికల విధులు,బాధ్యతలు పారదర్శకంగా నిర్వహించాలి.**

**శిక్షణకు హాజరు కానీ సిబ్బంది రెండో రోజు శిక్షణలో తప్పక పాల్గొనాలి.**

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**



సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి): సూర్యాపేట జిల్లాలో ఎన్నికల విధులు,బాధ్యతలు పారదర్శకంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు సూచించారు. సోమవారం సూర్యాపేట సెగ్మెంట్ సంబంధించిన పి.ఓ,ఏ.పి.ఓ లకు స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ లో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో నిర్వహించిన శిక్షణా తరగతుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది విధులు,బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈవిఎం యంత్రాల పనితీరు పై సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జిల్లాలోని నాలుగు నియోజక వర్గాలలో పి.ఓ,ఏ.పి.ఓ లకు ఎన్నికల రోజున నిర్వహించే విదివిధానాలపై రెండు రోజుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా సూర్యాపేటలో పాల్గొన్నారు. రెండు రోజుల శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పి.ఓ,ఏ.పి.ఓ లు పోలింగ్ కేంద్రాల్లో సమర్ధవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని సూచించారు. జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల పోలింగ్ పకడ్బందీగా పారదర్శకంగా జరిగేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రాలలో ప్రిసీడింగ్ అధికారులు,సహాయ ప్రిసీడింగ్ అధికారులు చేయవలసిన విధులపై దిశా నిర్దేశ్యం చేశారు. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూసుకోవాలని సూచించారు. పి.ఓ,ఏ.పి.ఓ లు ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని,మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు,బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్,వి.వి ప్యాట్ల కనెక్షన్లు,వాటి పని తీరు,మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. నాలుగు అసెంబ్లీ సెగ్మెంట్లో 1416 మంది పి.ఓ,ఏ.పి.ఓ లకు గాను మొదటి రోజు 1188 మంది హాజరు అయ్యారని మొదటి రోజు హాజరు కానీ 228 మంది సిబ్బంది రెండో రోజు శిక్షణా కార్యక్రమాల్లో తప్పక పాల్గొనాలని లేని యెడల చర్యలు తీసుకోబడునని సూచించారు. జిల్లాలో పోలింగ్ కు ముందస్తుగా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలని,ఓటర్ సహాయ కేంద్రాల ద్వారా త్వరితగతిన ఓటరు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉపయోగపడుతుందని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్.డి ఓ వేణు మాధవ్,తహశీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి,డిఏఓ జి.శ్రీధర్ రేడ్డి,ఎన్నిక సిబ్బంది మాస్టర్ ట్రైనర్లు,తదితరులు పాల్గొన్నారు.

# జాతరలు సంస్కృతి, సాంప్రదాయాలకు, ఐకమత్యానికి చిహ్నాలు - ఎమ్మెల్యే బిఎల్ఆర్

**యాద్గార్ పల్లి గంగమ్మ జాతరకు హాజరు, ప్రత్యేక పూజలు**

మిర్యాలగూడ, ఏప్రిల్ 1, (ప్రజాజ్యోతి): గ్రామాల్లో జాతరలు సంస్కృతి, సాంప్రదాయాలకు, ఐకమత్యానికి చిహ్నాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని యాద్గర్ పల్లి గ్రామంలో నిర్వహించిన గంగమ్మ జాతర లో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్, నాయక్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాయం ఉపేందర్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కమిటీ సాదరంగా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ జాతర ప్రతి



సంవత్సరం చాలా ఘనంగా జరుపుకోవడం హర్షనీయమన్నారు. గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడు మనందరిపై ఉండాలని కోరుకుంటున్నామ్మన్నారు. ఈ జాతరలు ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందిస్తాయన్నారు. అనంతరం యాదవులతో కలిసి డోలు బాజా మోగిస్తూ నృత్యంతో జాతరకు విచ్చేసిన భక్తులు, కాంగ్రెస్ శ్రేణులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి , జిల్లా సీనియర్ నాయకురాలు మాజీ ఎంపిటిసి గాయం రజిత ,ఎంపీటీసీ అప్పనబోయిన వెంకటమ్మ వెంకటయ్య,బంటు రామచంద్ర,చిమట ఆంజనేయులు,చిమట చిన్న రామచంద్రయ్య, జానపాటి రవి, చెవుల అంజయ్య, అప్పన బోయిన సైదులు, పాక మధు,చిమట పాపయ్య ఎడ్ల సురేష్ జానపాటి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**డిప్యూటీ సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్**





కొండమల్లేపల్లి ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని డిప్యూటీ సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్ రైతులకు సూచించారు. సోమవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని పెండ్లిపాకల ,చిన్నఅడిశర్లపల్లి గ్రామాలలో రైతు సేవ సహకార సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల వ్యవసాయ అధికారి వెంకన్నతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2203, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2183 మద్దతు ధర నిర్ణయించిందని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతులను ఇబ్బందులకు గురిచేయవద్దని సిబ్బందికి సూచించారు. కేంద్రాల వద్ద సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. రైతుల నుంచి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయనున్నట్లు హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లలో ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకన్న , రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి రైతు సేవ సహకార సంఘ కార్యదర్శి పల్లా తిరుపతి రెడ్డి , సంఘ సిబ్బంది,మరియు రైతులు పాల్గొన్నారు.



## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**తాసిల్దార్ బ్రహ్మయ్య**

నాగారం ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి :నాగారం మండలం కేంద్రంలో మహిళ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాగారం మండల తాసిల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తూ మాట్లాడుతూ రైతులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం శోభారాణి. సిసి రామయ్య. వివో విజయలక్ష్మి. సుగుణమ్మ. రైతులు జాజుల వీరయ్య, మంగదుడ్ల దశరథ, పాల్వాయి పరశురాములు, ఆకారపు శ్రీను, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## అబాకస్‌లో గోల్డ్ మెడల్స్ సాధించిన శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

నడిగూడెం ,ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి: అబాకస్, వేదిక్ మాథ్స్ లో నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ కు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు గోల్డ్ ,సిల్వర్ మెడల్స్ సాధించినట్లు, పాఠశాల ప్రిన్సిపల్ బుస్సా సులోచన తెలిపారు. పాఠశాలకు చెందిన జి . రిషిత, ముకేష్, దీక్షిత , వృషిత్ గోల్డ్ మోడల్స్ ,మోక్షిత్ సాయి, పనేత్ర, శ్రీజ ,ఇందు, లు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు తెలిపారు. మరి కొంతమంది విద్యార్థులు ఎక్సలెన్స్ సర్టిఫికెట్స్ పొందారు. మెడల్స్ సాధించిన విద్యార్థులకు సోమవారం పాఠశాలలో మెడల్స్ పంపిణీ చేసి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్దులకు గణితం పై అవగాహన, సులభం గా నేర్చుకునేందుకు ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వీరయ్య, హర్ష ,మల్లిక పాల్గొన్నారు.



## నిరుద్యోగులను మోసం చేసిన నరేంద్ర మోడీ ప్రభుత్వం



నడిగూడెం, ఏప్రిల్ 01 ,ప్రజా జ్యోతి: మండల కార్యదర్శి వేపూరి సుధీర్. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని 2014లో ఇచ్చిన హామీని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మర్చిపోయి దేశంలో యువకులను మోసం చేశాడని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేపూరి సుదీర్ ఎద్దేవ చేశారు సోమవారం మండల కేంద్రంలోని నరేంద్ర మోడీ నిరుద్యోగులను మోసం చేసిన దానికి అంబేద్కర్ బాబు జగన్ జీవన్ రావ్ విగ్రహాల వద్ద నిరసన వ్యక్తం చేశారు వేట రెండు కోట్ల ఉద్యోగాలు అంటే 10 కోట్ల ఉద్యోగాలు దేశంలో ఇవ్వాల్సిన మోడీ ప్రభుత్వం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించి దేశంలో నిరుద్యోగ రేటు పెరగడానికి కారణమయ్యారన్నారు ఇవే కాకుండా దేశంలో సంపదలకు కొమ్ముకాస్తూ పేద మధితరగతి వర్గాలపైన అధిక ధరలు మోపి సామాన్యుల నడ్డి విరిచిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వం దక్కిందని గడిచిన 10 సంవత్సరాలనుండి నరేంద్ర మోడీ దేశానికి ఏం చేశారు ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు ప్రచారాలకు ఆర్భాటాలకు లక్షల కోట్ల రూపాయలు వృధా చేసి ప్రజాధనాన్ని దుర్యోధన చేస్తున్నారని దేశంలో దళితుల మీద బీసీల మీద మైనార్టీల పైన మహిళలపై దాడులు జరుగుతున్న నరేంద్ర మోడీ ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు దేశ రాష్ట్రపతి మహిళ అయిన రాష్ట్రపతిని అనేకసార్లు నరేంద్ర మోడీ అవమానించారని మహిళల పట్ల దళితుల పట్ల నరేంద్ర మోడీకి సిద్ధ శుద్ధి లేదన్నారు రాబోయే ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం చెప్పి కేంద్రంలో కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకురావాలని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని లేకుంటే కులాలు మతాలు మధ్య గొడవలు సృష్టించి ప్రజలు ప్రజలు కొట్టుకుని స్థితికి తీసుకువస్తాడని వారు వెల్లడించారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ నెంబర్ ఏలూరు నాగరాజు గ్రామ శాఖ సహాయ కార్యదర్శి జూలూరు వీరాచారి ఎన్ ఎస్ ఐ మండల అధ్యక్షుడు కాసాని గోపీనాథ్ గుంజ మురళి దాసరి రవి విజయ్ వంశీ శ్రీకాంత్ దినేష్ మహేష్ గోపి భాను తదితరులు ఉన్నారు.

## ధాన్యాన్ని ఏ గ్రేడ్గా కొనుగోలు చేయాలి

**సిపిఎం డిమాండ్**



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి): మండల వ్యాప్తంగా పండించిన వరి ధాన్యాన్ని ఏ గ్రేడ్ గా కొనుగోలు చేయాలని సోమవారం రోజున పోచంపల్లి తహ సిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకట్ రెడ్డికి సీపీఎం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి పట్టణ కార్యదర్శి కోడె బాల నరసింహ మాట్లాడుతూ పోచంపల్లి మండల ప్రాంతాన్ని మూసి ప్రాంతం పేరుతో ధాన్యం బి గ్రేడ్ గా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ కూడా బి గ్రేడ్ గా ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని కానీ పోచంపల్లి మాత్రమే బి గ్రేడ్ గా కొనుగోలు చేస్తూ రైతులను నష్టపోయే విధంగా చేస్తున్నారని అన్నారు. ఈ పంట పోచంపల్లి మండల వ్యాప్తంగా మొత్తం ఏ గ్రేడ్ గానే కొనుగోలు చేసి రైతులకు నష్టం జరగకుండా చూడాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా కొనుగోలు కేంద్రాలను అధికారులు ఎప్పుడు పరికివేక్షిస్తుండాలని అన్నారు. అదేవిధంగా క్వింటాల్ 500 రూపాయలు బోనస్ ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించారు. వెంటనే ఈ పంటకు అమలు చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి ప్రసాదం విష్ణు మంచాల మధు నాయకులు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ది రైతు భరోసా యాత్ర కాదు నాటకపు యాత్ర : సోమన్న



నాగారం ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన యాత్ర రైతు భరోసా యాత్ర కాదని పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్ల కోసం చేసిన నాటకపు యాత్ర అని నాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యలమకంటి సోమన్న సోమవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మొదట రైతు భరోసా యాత్ర షెడ్యూల్ ప్రకారం తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరు మలగిరి నుండి అరవపల్లి వరకు జాతీయ రహదారి వెంట ఎండిన పంట పొలాలను పరిశీలించాలని నిర్ణయించుకున్నప్పటికీ ఆ ప్రాంతంలో ఎండిన పొలాలు లేకపోవడంతో చివరికి గత్యంతరం లేక తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామ శివారులో ఎస్సారెస్పీ కాలువకు దూరంగా ఉన్న గతంలో ఎండిన పొలాన్ని పరిశీలించినట్టు ఫోటోలకు ఫోజులు ఇచ్చినారు అని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంపై బురద చల్లడం మానుకొని ప్రజాసేవకు పాటుపడాలని సూచించారు.

## జాకటి యాదయ్య మృతి బాధాకరం

**ఉట్కూరి వేమన్ రెడ్డి**

**కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**



కొండమల్లేపల్లి ఏప్రిల్ 01 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన ప్రైవేటు ఉపాధ్యాయులు జాకటి యాదయ్య గుండెపోటుతో మరణించడం బాధాకరమని వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన కొండమలె ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అందుగుల ముత్యాలు, పెద్దిశెట్టి సుధాకర్,అందుగుల లింగయ్య ,బోడ రాములు ,శోభన్ బాబు, ,తోటపల్లి వెంకటయ్య ,వస్కుల శ్రీను, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు ఆవశ్యకతపై 5 కె రన్

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో స్వీప్ కార్యక్రమాలలో భాగంగా సోమవారం సూర్యాపేటలోని కొత్త బస్టాండ్ నుండి సద్దల చెరువు వరకు 5కెరన్ ని పెద్ద ఎత్తున నిర్వహించనైనది.శంకర్ విలాస్ సెంటర్ వద్ద మానవ హారం నిర్వహించి ఓటర్ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్బంగా విద్యార్థులు ప్రతి ఒక్కరు ఓటు వేయాలి ప్రజా స్వామ్యాన్ని కాపాడాలని,ప్రలోభాలకు లొంగ వద్దని నిర్భయంగా ఓటు వేయాలని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి జిల్లా విద్య శాఖ అధికారి అశోక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి,సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల నోట్లో మట్టిగొట్టి పరామర్శకు వచ్చారా

**మేడిగడ్డ కుంగింది.. మానేరు ఎండింది..ఈ పాపం నీది కాదా.. కెసిఆర్.?**
**ప్రతి పథకంలో గోల్‌మాల్,దోపిడీ రాజ్యం.**
**అన్నింటా మీ కుటుంబమే బాగుపడింది.**
**తెలంగాణను భ్రష్టు పట్టించి ఏ మొఖం పెట్టుకుని వస్తున్నారు?**
**తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్కరినైనా ఆదుకున్నారా?**
**కేసీఆర్‌పై సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఫైర్.**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి):మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసింది పొలంబాట కాదు.అది వైరాగ్య యాత్ర అని మేడిగడ్డ కుంగడం,మానేరు ఎండడం మీ పాపం కాదా అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీరుపై కాంగ్రెస్ పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఘాటుగా స్పందించారు. ఈ మేరకు సోమవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...తెలంగాణను భ్రష్టు పట్టించి ఏ మొఖం పెట్టుకుని సిగ్గు లేకుండా జనంలోకి వస్తున్నారని బీఆర్ఎస్ హయాంలో వైఫల్యాలు, అవినీతిపై ప్రశ్నిస్తూ తూర్పారబట్టారు. ప్రకృతి వైపరీత్యాలు, వర్షాభావ పరిస్థితులను ప్రభుత్వ వైఫల్యంగా చూపాలని ప్రయత్నించే నీచమైన ప్రవృత్తి ఉన్న ప్రతిపక్ష నాయకులు సిగ్గుపడాలని హితవుపలికారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది డిసెంబర్ 7, 2023%ా% అంటే వర్షాకాలం అయిపోయిన తరువాత%ా% అప్పటికే ప్రాజెక్టుల్లో నీళు లేని కారణంగా మొదటి పంటకే నీళ్ళివని మీరు, రెండో పంటకు నీళ్ళివాలని హేతుబద్ధత లేని డిమాండ్లు చేయడం మీ దుర్బుద్ధికి తార్కాణం కాదా? అని ప్రశ్నించారు. ఆ పాపాన్ని ఈ 100 రోజుల ప్రభుత్వంపై రుద్దాలనుకునే మీ నీచమైన బుద్ధిని ఇంకేమనుకోవాలి? అంటూ ప్రశ్నలు సంధించారు.రైతన్నల సమస్యలపై పోరాడుతున్న రైతులకు ఖమ్మం జిల్లాలో బేడీలు వేసిన చరిత్ర నీది అని మండిపడ్డారు.ఈ విధంగా రైతులను అధోగతి పాలు చేసి ఏ మొహం పెట్టుకొని ఇప్పుడు పరామర్శకు వెళుతున్నారు.మాయ మాటలు నమ్మడానికి ఇప్పుడు ఏ తెలంగాణ రైతు సిద్ధంగా లేరు పంటల భీమా పథకా న్ని ఎత్తేసి,అంతకన్నా గొప్ప పథకాన్ని తెస్తామని ప్రగల్భాలు పలికి, రైతుల నోట్లో మట్టి కొట్టింది మీరు కాదా? అని ధ్వజమెత్తారు. వ్యవసాయరంగమే కాదు, అన్ని వ్యవస్థలను కుప్పకూల్చి అవినీతిమయం చేసిన ఘనత మీది కాదా? అని అన్నారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో సారు,కారు,పదహారు అన్నమీరు ఇప్పుడు మీ అభ్యర్థులు పరారు అయ్యే పరిస్థితి వచ్చిందనీ ఎద్దేవా చేశారు.ఇప్పటికైనా మనసు మార్చుకొని ప్రతిపక్షంగా ప్రజా ప్రభుత్వానికి సహకరించు ప్రభుత్వం పోయిన 4 నెలలకే అధికారం లేక తట్టుకోలేక ప్రజ రంజక పాలన అందజేస్తున్న ప్రభుత్వంపై అబద్ధపు ప్రచారం చేయడం తగదన్నారు.వచ్చే ఎన్నికల నాటికి నువ్వు నీ పార్టీ అడ్రస్ ఉండదన్నారు.ఏ రైతు కూడా అధైర్య పడొద్దనీ,ఎండిన పంటలకు ప్రభుత్వం పంట నష్టం పరిహారం చెల్లిస్తది అని అన్నారు.ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత మా ప్రభుత్వం మీద ఉన్నదని అన్నారు.మేము కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటామన భరోసా కల్పించారు.బీఆర్ఎస్ బిజెపి ఎన్ని కుట్రలు,కుతంత్రాలు పండిన రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ,భువనగిరి స్థానాలను కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.జిల్లాలోని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఐకమత్యంతో పనిచేసి,మెజార్టీ గెలుపుతో భాగస్వాములు కావాలని కోరారు.ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు రేతినేని శ్రీనివాస్,రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డు ఓ చోట.. డంప్ చేసేది మరో చోట

**చెత్త తరలింపులో నిర్లక్ష్యం..**
**వృథాగా డంపింగ్ యార్డులు**

నడిగూడెం, ఏప్రిల్ 01, ప్రజా జ్యోతి: గ్రామాలను పరిశుభ్రంగా వుంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి గ్రామంలో నిర్మించిన డంపింగ్ యార్డులు నిర్వహణ లేక నిరుపయోగంగా మారాయి. పంచాయతీ ట్రాక్టర్ల ద్వారా ఇంటింటి నుంచి సేకరించిన చెత్తను వేరు చేసి సేంద్రీయ ఎరువును తయారు చేయాలనే ఉద్దేశ్యం ఒక్క పంచాయతీలో కూడా కనిపించని పరిస్థితి నెలకొంది. మండలంలోని 15 గ్రామాల్లో లక్షలు వెచ్చించి సెగ్రిగేషన్ షెడ్లను నిర్మించగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా అవి అస్తవ్యస్తంగా మారాయి. కేవలం పంచాయతీ కార్యదర్శుల



పర్యవేక్షణ లోపం మూలంగానే సిబ్బంది చెత్తను ఎక్కడ పడితే అక్కడ పారబోస్తున్నారు. మండలంలోని కాగిత రామచంద్రాపురంలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్టపై విచ్చలవిడిగా డంపు చేసి కాల్చివేస్తుండటంతో స్థానిక ప్రజలు, వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బిఆర్ఎస్ పార్టీ సన్నాహక సమావేశానికి తరలి వెళ్లిన నాయకులు

పెన్ పహాడ్ ప్రతినిధి ఏప్రిల్1 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ముఖ్య కార్యకర్తలు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఆదేశానుసారం మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో నల్లగొండలో జరిగే బి.ఆర్.ఎస్ పార్టీ సన్నాక సమావేశానికి తరలి వెళ్ళినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై పని చేయాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. రైతుల పంట పొలాలు ఎండిపోతున్న పట్టించుకునే నాధుడు లేక రైతులు బోరున విలపిస్తున్నారని. ఇప్పటికైనా ఎండిపోయిన పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని అన్నారు. బిఆర్ఎస్ సన్నాహక సమావేశానికి తరలి వెళ్లిన వారిలో సూర్యాపేట జిల్లా తెలంగాణ వికాస్ సమితి అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు, మండల ఉప అధ్యక్షులు కొండ జానకిరాములు, మామిడి పరందాములు,దాసరి శ్రీనివాస్, మురళి మనోహర్, రవీందర్ నాయక్, లచ్చయ్య, మేకల శ్రీను,లింగయ్య, దొంతగాని సైదులు, శ్రీను,బాలమల్లు సైదులు,ఓయూ సైదులు,జగన్, గోపి, నర్సయ్య,సతీష్,రవి యాదవ్ తదితరులు తరలి వెళ్ళినారు.



# బోదవ్యాధి ఫైలేరియాపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ సూపర్వైజర్ విజయకుమార్ గుర్రం**



నడిగూడెం, ఏప్రిల్ 01 ,ప్రజా జ్యోతి: బోధ వ్యాధి (ఫైలేరియా) వ్యాధి వ్యాపించకుండా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు ఆశాలు నాలుగు టీములుగా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ సూపర్వైజర్ విజయకుమార్ గుర్రం మాట్లాడుతూ ముఖ్యంగా మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలని, సెప్టిక్ ట్యాంక్ పైపు కి జాలిని అమర్చుకోవాలని ఇలా అమర్చుకోవడం వలన సెప్టిక్ ట్యాంక్ లోని దోమలు బయటకు రాకుండా ఉంటాయని తద్వారా వ్యాధి వ్యాపించకుండా ఉంటుందని, బోధ వ్యాధి ఉన్న వారిని దోమలు కుట్టి అదే దోమ ఆరోగ్యవంతుని కుట్టినట్లయితే వారికి కూడా బోధ వ్యాధి వస్తుంది కావున బోధ వ్యాధి ఉన్నవారు తప్పకుండా దోమతెరలు వాడాలి. రాత్రిపూట నిద్రించే సమయంలో ప్రతి ఒక్కరూ దుస్తులను నిండుగా కప్పుకొని పడుకోవాలి దీని ద్వారా దోమలు కుట్టకుండా ఉంటాయి. దోమలు పుట్టకుండా పుట్టకుండా చూసుకోవాలి. మీరు నిలువ ప్రాంతాలు ఉన్నట్లయితే వాటిలో ఆయిల్ బాల్స్ వేసి చూసుకోవాలి. బోధ వ్యాధి ఉన్నవారికి జ్వరం వచ్చినట్లయితే వెంటనే మీ దగ్గర లోని ఆశ కార్యకర్త లేక ఏఎన్ఎం కలిస్తే వారు డి ఈ సి డై ఇథైల్ కార్బ మజైన్ సిట్రేట్) మాత్రలు ఇస్తారు, వీటిని 12 రోజులు ఉదయం ఒకటి మధ్యాహ్నం ఒకటి రాత్రి ఒకటి తిన్న తర్వాత వేసుకోవాలి. బోదకాలు సైజు పెరగకుండా ఉంటుంది, జ్వరము దాని దుష్పరిణామాలు రాకుండా ఉంటాయి. ఈ కార్యక్రమంలో సిరిపురం పల్లె దవాఖాన వైద్యురాలు స్రవంతి, త్రిపురవరం వైద్య సిబ్బంది విజయ కుమారి, రమ, శ్రీదేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

**నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్, 87 నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎన్నికల అధికారి జె. శ్రీనివాస్**





నిడమనూరు ,ఏప్రిల్ 01,(ప్రజాజ్యోతి):మే13 జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల పట్ల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని నల్లగొండ 13-పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని 87-నాగార్జున సాగర్ అసెంబ్లీ ఎన్నికల అధికారి జే. శ్రీనివాస్ అన్నారు.నల్లగొండ13-పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని 87-నాగార్జున సాగర్ అసెంబ్లీ సెగ్మెంట్ నందు పని చేయనున్న పి ఓ లు, ఏపీవోలకు రెండు రోజులపాటు నిర్వహించనున్న శిక్షణా తరగతులలో భాగంగా మొదటి రోజు సోమవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో శిక్షణ తరగతులను ప్రారంభించారు . ఈ సందర్భంగా 87-నాగార్జునసాగర్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి జె శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ సమయంలో ఓటర్లతో మసులుకోనే తీరు ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర విషయాలపై సలహాలు ,సూచనలు ఇచ్చారు. ఈ ఎన్నికల్లో పాల్గొన్న సిబ్బందికి ప్రత్యేక స్పెషల్ క్యాజువల్ లీవ్ ఇచ్చినందున ఎన్నికల సిబ్బంది తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నిడమనూరు తహశీల్దార్ జే.కృష్ణయ్య, అనుముల తహశీల్దార్ జయశ్రీ, తిరుమలగిరి (సాగర్) తహశీల్దార్ యాదగిరి, గుర్రంపోడ్ తహశీల్దార్ కిరణ్ నియోజకవర్గ ఎన్నికల సిబ్బంది , తదితరులు,పాల్గొన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక ప్రాజెక్ట్ నిర్వహించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి లేఖ

నడిగూడెం, ఏప్రిల్01, ప్రజా జ్యోతి: తెలంగాణా రాష్ట్ర%శీ%లో ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక ఫైలెట్ ప్రాజెక్ట్ నిర్వహించాలంటూ వ్యవసాయ సామాజిక కార్యకర్త మెలుగూరి గోపయ్య (గోపి ) సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి లేఖ వ్రాశారు. ఈ సందర్భంగా రోజు రోజుకు విపరీతంగా రసాయన ఎరువులు ఉపయెగించడం వలన భూమిలో భూసారం బాగా తగ్గుతున్నదని, పెట్టుబడులు పెరుగుతుండడంతో రైతులు అప్పుల పాలవుతున్నారు. దీంతో రైతులు ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు.




రసాయనలతో పండిస్తున్న పంటలను భోజనంగా తినడం వలన రక రకాల జబ్బులు వ్యాపిస్తున్నాయని, మధుమేహం, రక్తపోటు, గుండె జబ్బులు ఇప్పటికే కామన్ అయ్యాయని, తర్వాత క్యాన్సర్ కూడా కామన్ కాబోయే ప్రమాదమున్నదని, మనతో పాటు మన భవిష్యత్ తరాలు కూడా ఆరోగ్యంగా ఉండాలంటే గ్రామాలలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నాన్ పిస్టిసిడెల్ మానేజ్మెంట్ ప్రాజెక్ట్ నిర్వహించారని లేఖలో పేర్కొనడం జరిగింది. అలాగే రాష్ట్రంలో అన్ని మండల్లాలో ప్రకృతి వ్యవసాయంపై ఫైలెట్ ప్రాజెక్ట్ నిర్వహణ పై తొలి ఏడాది రూ. 100 కోట్ల తో బడ్జెట్ అంచనాతో ప్రాజెక్ట్ ఎలా నిర్వహించాలి అనే రూపొందించిన నివేదికను కూడా లేఖలో వివరించడం జరిగింది.

## పశువులకు వ్యాదుల నివారణకు టీకాలు



పెన్ పహాడ్ ప్రతినిధి ఏప్రిల్1(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని వివిధ గ్రామాలలో పెద్ద సీతారాంతండ, నారాయణ గూడెం గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా 153 పశు వులకు ఉచితంగా టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇంఛార్జి పశువైద్యాధికారి డా.యర్రంశెట్టి కిరణ్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు టీకాల పంపిణీ ఆవశ్యకతను గురించి రైతులకు వివరించారు. ప్రతీ పశువుకు చెవి పోగు వేసి, ఆ సమాచారాన్ని ఆన్లైన్ లో నమోదు చేయడం వలన రైతులకు ముందు రోజుల్లో ఇంకాస్త ఎక్కువ సేవలందనున్నాయని, ప్రతీ రైతు తమ పశువులకు చెవి పోగులు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వీఎల్ఓ శ్రీనివాస్ రెడ్డి, జుబైర్ మరియు గోపాల మిత్రలు వెంకన్న, దూదిపాల నగేష్, సైదులు, సైదయ్య పాల్గొన్నారు.



## ఐకేపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**రైతులు సద్వినియోగం చేసుకోవాలి ఎంపీడీవో, జె వెంకటేశ్వరరావు**

పెన్ పహాడ్ ప్రతినిధి ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి): ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జన్జనాల వెంకటేశ్వరరావు రైతులను కోరారు.మండల పరిధిలోని మహమ్మదాపురం, అనాజిపురం గ్రామాలలో సెర్ప్ – ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆయన ప్రారంభించారు. దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ధర పొందాలని సూచించారు . ఈ కార్యక్రమం లో ఏపీఎం అజయ్, ఏవో కృష్ణ సిందీప్, ఏ ఈ ఓ రేణుక,సీసీ చెన్నయ్య, పంచాయతీ కార్యదర్శిలు జానీ, నాగేశ్వరావు, విఓ ఏ లు ధనలక్ష్మి, విజయ, కమిటీ మెంబెర్స్ లక్ష్మి, నీరజ, సుమతి, ఇందిరమ్మ, మమత, కలమ్మ, హమాలీలు, రైతులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పది

**పదవి విరమణ చేసిన జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులు ఈదయ్య– కళమ్మ దంపతులు**

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 1 ప్రజాజ్యోతి: కొండమల్లేపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన చనగాని ఈదయ్య –కళమ్మ దంపతుల ఉద్యోగ విరమణ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంను ఉపాధ్యాయులు , బంధుమిత్రులు,విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.





ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిలుగా డాక్టర్ కృష్ణ కౌండిన్య , కే లక్ష్మణ్ , పల్ల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను ఒక ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేసి పదవి విరమణ పొందడం సంతోషదగ్గ విషయమని వారు అన్నారు. ఇంతమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా ఈదయ్య –కళమ్మ దంపతులు తీర్చిదిద్దారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సముద్రాల సీనయ్య ,కొర్ర లోక్యానాయక్, జగదీష్,నల్ల నరసింహ, వెంకటేశ్వర్లు,ఎబినేజర్ శ్రీపతిరావు ,అక్కిరెడ్డి జనార్దన్ రెడ్డి, సూర్య ,సీతారాం, లక్ష్మయ్య సైదా నాయక్ నీరజ ఉమామహేశ్వరి ,అజార్ ఆలి, సీతారాం ,దయాకర్ ,శ్రీనయ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో పోటీలలో హుజూర్ నగర్‌కి చెందిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

**గోల్డ్ మెడల్ అందుకుంటున్న నున్నగొప్పుల జై వర్షన్ రెడ్డి**

హుజూర్ నగర్ , ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి): తెలంగాణ స్టేట్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో నల్గొండ ఇండోర్ స్టేడియంలో జరిగిన తైక్వాండో పోటీలలో హుజూర్ నగర్ కి చెందిన విద్యార్థులు సబ్ జూనియర్ కేటగిరి, క్యాడేట్ కేటగిరిలో వివిధ మెడల్స్ ని సాధించారని కోచ్ అంబేద్కర్ అన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు ఎన్. జై వర్షన్ రెడ్డి, ఎన్, నాగ చరిత, జి.గౌతం కృష్ణ, ఎం. విశ్వక్సేన, సి. హెచ్.షణ్ముఖ ప్రియా, సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులు ఎన్. నాగరోహన్, జి. హర్షిత్, శ్రీ వర్షిత్, బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థులు కీర్తి నిరుప్,అగస్త్య



# అంతరించిపోతున్న కళలకు... జీవం పోస్తున్న నాటకోత్సవాలు

**ఆర్డీవో జి. శ్రీనివాసరావు**

మిర్యాలగూడ, ఏప్రిల్ 01, ( ప్రజా జ్యోతి ): అంతరించిపోతున్న కళలకు జీవం పోస్తున్నట్లుగాఈ నాటకోత్సవాలు ఉపయోగపడుతున్నాయని మిర్యాలగూడ ఆర్డీవో జి. శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక కళాభారతిలో రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న జాతీయస్థాయి పద్య పౌరాణిక సాంఘిక నాటకోత్సవాలు (నందిని నాటకోత్సవాలు) మూడవరోజు కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఒకప్పుడు జనాన్ని చైతన్యం చేసి, బహుళ ప్రాచుర్యం పొందిన గ్రామీణ కళలు, ఆధునిక సాంకేతిక పోకడలతో నిరాదరణకు గురవుతున్నాయని అన్నారు. కళాతృష్ణతో కొందరు మరుగున పడిపోతున్న కలలకు జీవం పోసేందుకు కృషి చేస్తున్నారని, వారికి ప్రభుత్వం కూడా చేయూత నియ్యడం అభినందనీయమన్నారు. పద్య, పౌరాణిక,సాంఘిక నాటకాలు యువతలో చైతన్య నింపేలా ఉండాలన్నారు. రాబోయే తరం వారికి కూడా ఈ నాటకాలపై ఆసక్తిని పెంపొందించేలా మంచి కథ కథనాలతో నాటకాలు రూపొందించాలని కోరారు. నాటకాలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతోపాటు, సమాజ అభివృద్ధికి తోడ్పడేలా ఉండాలన్నారు. అనంతరం విజయవాడకు చెందిన జెఎంజె నాట్య మండలి వారిచే రక్తపాశం అనే పద్య






నాటకం, గుంటూరు శ్రీకరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ వారిచే జీవన యానం అనే సాంఘిక నాటకం, మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల కు చెందిన నవజ్యోతి కళానిలయం వారిచే మైరావణ అనే పద్య నాటకం ప్రదర్శించారు. అనంతరం కళాకారులకు ప్రశంసా పత్రాలు పారితోషికాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బోయినపల్లి భుజంగరావు, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి శర్మ, పుల్లాభట్ల లక్ష్మీనారాయణ శర్మ,గ్యార సాయిలు,పరిమి రామావతారం,మామిడాల ఉపేందర్, దుర్గి శ్రీనివాస్ శర్మ, రామలింగా చారి, ఎడ్ల వెంకటేశ్వర్లు, రాఘవయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






## తైక్వాండో పోటీలలో హుజూర్ నగర్ కి చెందిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్

**గోల్డ్ మెడల్ అందుకుంటున్న నున్నగొప్పుల జై వర్షన్ రెడ్డి**

హుజూర్ నగర్ , ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి): తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయిలో నల్గొండ ఇండోర్ స్టేడియంలో జరిగిన తైక్వాండో పోటీలలో హుజూర్ నగర్ కి చెందిన విద్యార్థులు సబ్ జూనియర్ కేటగిరి, క్యాడేట్ కేటగిరిలో వివిధ మెడల్స్ ని సాధించారని కోచ్ అంబేద్కర్ అన్నారు. గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు ఎన్. జై వర్షన్ రెడ్డి, ఎన్, నాగ చరిత, జి.గౌతం కృష్ణ, ఎం. విశ్వక్సేన, సి. హెచ్.షణ్ముఖ ప్రియా, సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థులు ఎన్. నాగరోహన్, జి. హర్షిత్, శ్రీ వర్షిత్, బ్రాంజ్ మెడల్ సాధించిన విద్యార్థులు కీర్తి నిరుప్,అగస్త్య

## ఘనంగా ఉత్తమ్ పద్మావతి పెళ్లిరోజు వేడుకలు

**యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం**

హుజూర్ నగర్ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ పద్మవతి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా సోమవారం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనాధ పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ పాల్గొని మాట్లాడుతూ ఉత్తమ్ పద్మావతి దంపతులు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుక్కడపు మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నగాని వెంకన్న గౌడ్ కష్టాల దిల్ జక్కుల సందీప్, అనాధ శరణాలయ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు



## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

మునగాల ఏప్రిల్ (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రానికి చెందిన తిరుమల వీరస్వామి అనే రైతు యొక్క సుమారు 300 ల మోపుల గడ్డిని తన దొడ్డిలో వాము వేసి ఉండగా ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని మంటలు చెలరేగి గడ్డి కాలిన సంఘటన చోటుచేసుకుంది. ప్రమాదాన్ని తెలుసుకున్న కోదాడ అగ్నిమాపక సిబ్బంది వెంటనే వచ్చి మంటలు ఆర్పగా అప్పటికే సుమారు 150 మోపులపైగా గడ్డి దగ్ధమైనట్టు బాధితుడు వీరస్వామి తెలిపారు.



# ఘనంగా సరస్వతి విద్యా మందిర్ 40వ వార్షికోత్సవ వేడుకలు

**దేశ అభివృద్ధిలో విద్యార్థులు భాగస్వాములు**
**చైర్మన్ సింగన బోయిన సత్యనారాయణ,**
**ప్రిన్సిపాల్ నామిని భాస్కర్**



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 01 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ 40వ వార్షికోత్సవాన్ని ఆదివారం స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సింగన బోయిన సత్యనారాయణ, ప్రిన్సిపాల్ నామిని భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రమశిక్షణ దేశభక్తి సంభందిస్తూ శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించేలా క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలను ప్రతిభ కనబరిస్తున్నారని, అభ్యసించి విద్యార్థులు దేశ విదేశాలలో వివిధ రంగాలలో స్థిరపడి దేశ అభివృద్ధిలో భాగస్వాములు అయ్యారన్నారు. అనంతరం పాఠశాలలో గతంలో పనిచేసిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అతిధులకు ఘనంగా సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురుని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓగుర్రం వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్ నోముల గణేష్, ప్రైవేటు పాఠశాలల మండల పరిరక్షణ సమితి అధ్యక్షులు బండి యాదగిరి గంజి బసవలింగం కుడికాల దశరథ ట్రస్మా జిల్లా అధ్యక్షులు పగడాల జలంధర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జిల్లా కోశాధికారి నోముల బసవ రెడ్డి పట్నం కృష్ణకుమార్ వనం వెంకటేశం మండల అధ్యక్షులు వంగూరి పాండు ప్రధాన కార్యదర్శి భాస్కరాచారి కోశాధికారి ఎడ్ల తిరుమల్ రెడ్డి ఉపాధ్యాయ బృందం కటికిరెడ్డి దామోదర్ రెడ్డి సోమవరపు లక్ష్మి నారాయణ దేవరకొండ దయాకర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.




## ఐరిస్ విధానాన్ని తక్షణమే ప్రవేశపెట్టాలి

**యల్కసోమయ్య గౌడ్**

హుజూర్ నగర్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి): ఐరిస్ విధానాన్ని తక్షణమే ప్రవేశపెట్టాలనీ భవన నిర్మాణ కార్మిక సిఐటియు అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ కోరారు. సోమవారం స్థానిక బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో ఉపాధ్యక్షులు ఉప్పతల నరేష్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో సోమయ్య గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న అనేక మంది కార్మికులు వెల్ఫేర్ బోర్డు కార్డులను కొత్తగా లేదా రెన్యువల్ చేసుకునే సమయంలో వేలిముద్రలు పడక కార్డును కోల్పోతున్నారని తద్వారా కార్మికులకు అందాల్సిన సంక్షేమ పథకాలకు అర్హత కోల్పోతున్నారని అన్నారు. దీని ద్వారా కార్మికులు మరణించిన, పెళ్లిళ్లు, ప్రసుతి సహాయం లాంటి తదితర సంక్షేమ పథకాలు కార్మికుల కుటుంబాలకు అందకుండా పోతున్నాయని, ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు ఐరిస్ తో (కంటి చూపుతో) తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మిక




సంక్షేమ మండలి కార్డును నూతన, రెన్యువల్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి వెంకన్న, కోశాధికారి కంచుపాటి రాంబాబు, షేక్ ముస్తఫా, తమ్మిశెట్టి రాములు, పల్లపు రామకృష్ణ, ఉపతల వెంకన్న, ములకలపల్లి పద్మ, ఉపతల రామకృష్ణ, సూర్యనారాయణ చారి, నాగేశ్వరరావు, రాకేష్, రోజమ్మ, చిన్న సైదులు, అక్బర్, షేక్ మీరా, తిరపయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతో లిఫ్ట్ పునరుద్ధరణ పనులు

**గుండె బోయిన గూడెం. లిఫ్ట్ పనులను పరిశీలించిన నాయకులు..**
**ఎత్తిపోతలతో చివరి ఆయకట్టకు సాగు నీరు..**
**ఎంపీపీ గోపాల్. జడ్పిటిసి బుజ్జి.మోతిలాల్. మండల పార్టీ అధ్యక్షులు యన్ వి సుబ్బారావు..**



పాలక వీడు, ఏప్రియల్ 1( ప్రజా జ్యోతి): కృష్ణా నదిపై గుండెబోయిన గూడెం వద్ద రూ.118.70 కోట్ల అంచనాతో నిర్మాణం చేపడు తున్న ఎత్తిపోతల పథకం పనులను సోమవారం. కాం గ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పరిశీలిం చారు. జాన్ పహాడ్ మేజర్ చివరి భూములకు నీరు అందించాలనే లక్ష్యంతో నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకం పనులు గత కొంతకాలంగా నిలిచి పోయాయి.ఈ పథకం పూర్తయితే తాగు, సాగునీరు అంది ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరతాయని. స్థానిక నాయకులు, రైతుల విజ్ఞప్తితో రాష్ట్ర భారీ నీటిపారుదల. పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.గుండెబోయిన గూడెం వద్ద ఎత్తిపోతల పథకం పునరుద్ధరణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు స్థానిక నాయకులు తెలిపారు.ఈ నేపథ్యంలో పథకం యొక్క ఉద్దేశాన్ని అంచనా విలువను డిఈ వారికి వివరించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఎత్తిపోతల పథకం నిర్మాణ ప్రదేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని తీసుకొచ్చి స్థానిక రైతులతో కలిసి చర్చించి మరికొన్ని గ్రామాలకు ఈ పథకం చేకూరేలా మంత్రిని కలిసి చర్చిస్తామని నాయకులు తెలిపారు..ఈ కార్యక్రమంలో. స్థానిక రైతులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు. పాల్గొన్నారు..



## చలివేంద్రం పెట్టడం హర్షనీయం

**ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 01, (ప్రజాజ్యోతి) : చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చడం హర్షనీయమని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ నాయకుడు ఉప్పల లింగస్వామి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవికాలంలో ప్రయాణికులకు ప్రజలకు దప్పిక తీర్చడం మంచి సాంప్రదాయమన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసినా ఉప్పల లింగస్వామిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వాంకుడోత్ బుజ్జి నాయక్, నాయకులు గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, వంగూరి సత్తయ్య యాదవ్, ముద్దంగుల నరసింహ, కుక్కల నరసింహ, కరెంటు బిక్షపతి నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏపూరి సతీష్, కరెంటు వద్దు శ్రీను నాయక్, కొండ్రెడ్డి నరసింహ, ఉప్పల నాగరాజు, రతిపల్లి యాదయ్య, చిలువేరు కృష్ణ, రాచకొండ రమేష్ బాబు, పర్సనబోయిన నరసింహ, గుత్తా రవీందర్ రెడ్డి, ఉప్పల వెంకటేష్, గణం అంజయ్య, వెలిజాల రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.



## పిపిసి సెంటర్‌ను ప్రారంభించిన ఆర్డిఓ సత్యనారాయణ

మునగాల ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):మునగాల మండలం బరగతి గూడెం గ్రామంలో యాసంగి లో రైతులు పండించిన వడ్లను కొనేందుకు వీలుగా పిపిసి సెంటర్ను ప్రారంభించిన కోదాడ ఆర్డిఓ సత్యనారాయణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు పిపిసి సెంటర్ ను వినియోగించుకోవాలని, దళారీలన్ని నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మున గాల ఎమ్మార్వో వి. ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మరియు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## నిడమనూరు తహశీల్దార్ కృష్ణయ్య





నిడమనూరు,ఏప్రిల్ 01( ప్రజాజ్యోతి)ః ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు తహశీల్దార్ కృష్ణయ్య అన్నారు.సోమవారం నిడమనూరు మండలంలోని ఊట్కూరు, ఇండ్లకోటయ్యగూడెం,రేగులగడ్డ,తుమ్మడం గ్రామాల్లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిడమనూరు తహశీల్దార్ జే.కృష్ణయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా నిడమనూరు తహశీల్దార్ కృష్ణయ్య మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అదేవిధంగా ప్రభుత్వ సూచనల మేరకు రైతులు తేమ,చెత్త,మట్టిలేని నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం మద్దతు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం అరుణ్ కుమార్,ఏపిఎం లక్ష్మీ నారాయణ,సీసీ యాదయ్య,మొగులయ్య,కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, గ్రామస్థులు,తదితరులు, పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను బాధితురాలకి అప్పగించిన ఎస్ఐ రామ్మూర్తి



కొండ మల్లేపల్లి ఏప్రిల్ 1 ప్రజా జ్యోతి: పోగొట్టుకున్న సెల్ ఫోన్ ని బాధితురాలకి అప్పగించిన కొండ మల్లేపల్లి ఎస్ఐ రామ్మూర్తి. మద్దం యాదమ్మ మల్లేపల్లి లో షాపింగ్ చేస్తూ తన సెల్ ఫోన్ ను గత నెల తేదీ 19-03-2024 మంగళవారం నాడు పోగొట్టుకున్నది. ఆమె పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా తన సెల్ ఫోన్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య కొత్తగా తీసుకువచ్చిన సీఈఐఆర్ అనే యాప్‌లో నమోదు చేసి అట్టి సెల్ ఫోను దొరికిన వారి వద్ద నుండి రికవరీ చేసి బాధితురాలికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామ్మూర్తి మాట్లాడుతూ ఎవరైనా వారి యొక్క సెల్ ఫోను ను పోగొట్టుకున్న, దొంగతనానికి గురైన వారు ఫోన్ వివరాలను సీఐఈఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోగలరని ఈ పోర్టల్ ద్వారా మొబైల్ తిరిగి పొందే అవకాశం ఉందని ఇట్టి అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. అదేవిధంగా ఎవరికైనా మొబైల్ ఫోన్స్ అనుమానిత వస్తువులు లేదా ఇతర విలువైన వస్తువులు దొరికినట్లైతే వాటిని సమీప పోలీస్ స్టేషన్లో అప్పగించాలి అంతేగాని అటువంటి వస్తువులను తమ దగ్గర ఉంచుకోవడం నేరమని వారు తెలిపారు.

# నేడు తాగునీటి సరఫరాలో అంతరాయం

## మునిసిపల్ కమీషనర్ యూసుఫ్

మిర్యాలగూడ,ఏప్రిల్ 01, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణానికి తాగునీటి సరఫరాలో నేడు (మంగళవారం) ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అంతరాయం ఉంటుందని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ సోమవారం తెలిపారు.ట్యాంక్ తండా వద్ద ఫిల్టర్ బెడ్ మోటర్లు, జనరేటర్ మరమ్మత్తులు జరుగుచున్న కారణంగా పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని, నీటి సరఫరా ఉండదని తెలిపారు.చైర్మన్, కౌన్సిలర్లు, పట్టణ ప్రజలు సహకరించాలని మునిసిపల్ కమీషనర్ కోరారు. పట్టణ గృహ, వ్యాపార, వాణిజ్య భవనాల యజమానులకు రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరం ఇంటి పన్ను ఏప్రిల్ 30వ తారీకు లోపు చెల్లించిన వారికి పన్నుపై ఐదు శాతం మినహాయింపు ఇస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. సంబంధిత బిల్ కలెక్టర్లకు గాని, మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లలో గానిఇంటి పన్నులు చెల్లించి రసీదు పొందాలని కోరారు.



# జవహర్ నవోదయ ఫలితాలలో సత్తా చాటిన కృష్ణవేణి





హాలియా,ఏప్రిల్1(ప్రజా జ్యోతి) : జవహర్ నవోదయ ఫలితాలలో హాలియా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఆదివారం వెలువడిన జవహర్ నవోదయ ఫలితాలలో హాలియా పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఎన్.యోగ వర్షిని,ఎన్.దేవర్శిని లు చక్కని ప్రతిభ కనబరిచి జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జవహర్ నవోదయ ఫలితాలలో ప్రతిభ కనబరిచి ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి అభినందించారు.విద్యార్థుల విజయానికి తోడ్పడిన ఉపాధ్యాయులను ప్రశంసించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఐకెపి కేంద్రం ప్రారంభం



అనంతగిరి ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ రవికుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకువెళ్లి ప్రభుత్వ గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు. దళారును నమ్మి మోసపోకుండా ధాన్యాన్ని చేసిన కేంద్రాల్లో అమ్ముకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం లక్ష్మి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జానీ పాషా, సీసీలు, వివో లు,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎంపీడీవో హరి సింగ్, ఏపీఎం వెంకయ్య



మోతె ఏప్రిల్ 1(ప్రజా జ్యోతి): సోమవారం మండల కేంద్రంతో పాటు మామిల్లగూడెం ఉర్లుగొండ, తుమ్మగూడెం, నేరేడవాయి, గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....

రైతులు వడ్లను బండమీద ఎండబెట్టుకొని కేంద్రానికి తీసుకురావాలన్నారు యాసంగి ఎండ ఎక్కువ ఉండడం వలన ఓఆర్ఎస్ ప్యాకెట్లు మంచినీళ్లు వంటి సౌకర్యాలు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేయాలని అన్నారు ధాన్యం 17% తేమ ఉండాలన్నారు ఏ గ్రేడ్ ధాన్యం ధర 2203 బి గ్రేడ్ ధాన్యం ధర 2183 ఈ కార్యక్రమంలో ఏఈఓ కార్తీక్,మౌనిక, సి సి శ్రీను, వి బి కే అండం పిచ్చమ్మ, సరిత, సంఘ బంధం అధ్యక్షురాలు ముద్దం సంధ్య, ఎస్.కె రాజా బి, కమిటీ సభ్యురాలు దామెర్ల ఝాన్సీ, ఉమా, తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డిఓ శ్రీనివాసులు

హుజూర్ నగర్ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి): హుజూర్ నగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో పి పి సి సెంటర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు ఆర్డీవో శ్రీనివాసులు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని తూర్పారబట్టి తేమ శాతం 17 మించకుండా కొనుగోలు కేంద్రానికి తేవాలన్నారు. క్వింటాలలో ఏ గ్రేడ్ రకానికి 2203/-, సాధారణ రకము 2183/- గా మద్దతు ధర పొందవలెనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో నాగార్జున రెడ్డి మండల వ్యవసాయ అధికారి స్వర్ణ ఏపీఎం స్వరూప రాణి వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి మల్లేశం అసిస్టెంట్ రిజిస్టర్ అంజయ్య , సెక్రటరీ నరేందర్ రెడ్డి , లింగగిరి సెక్రటరీ జనార్ధన్ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ కు అడవిదేవులపల్లి మండల పార్టీ అధ్యక్షుడు కురాకుల చిన రామయ్య రాజీనామా



మిర్యాలగూడ,ఏప్రిల్ 01, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని అడవి దేవులపల్లి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి కురాకుల చిన రామయ్య రాజీనామా చేసారు. ఈ మేరకు మిర్యాలగూడ పట్టణంలో సోమవారం పత్రికా ప్రకటన విడుదల చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. మాజీ సిఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డితో తనకు 40 సంవత్సరాల అనుబంధం ఉందని, నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం క్రియాశీలకంగా పనిచేసేందుకు తనకున్న సుదీర్ఘ రాజకీయ అనుభవం, అనుబంధంతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు త్వరలో జరగనున్న ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి కృషి చేస్తానన్నారు.

## బ్రిడ్జి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



మునగాల ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి): మునగాల మండలంలో గల మునగాల నుండి కీతవారిగూడెం మధ్యలో గణపవరం గ్రామం వద్దగల బ్రిడ్జి నిర్మాణం ఆర్ అండ్ బి అధికారులు పనులు చేపడుతున్నారు, ఇట్టి బ్రిడ్జి నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పాటించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వర్ రావు అన్నారు. కొన్ని దశాబ్దాలుగా మునగాల నుండి కీతవారిగూడెం పోయే ప్రజానీకానికి ఏమాత్రం వర్షాలు, వరదలు వచ్చిన ప్రజల ప్రయాణానికి ఆటంకం కలిగేది. సిపిఎం పార్టీ ఈ ప్రాంత ప్రజానీకం పోరాట ఫలితంగా గణపవరం వాగుపై బ్రిడ్జి కి నిధులు మంజూరై బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నారు, ఇది సంతోషదాయకం, ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించాలని మెదరమెట్ల వెంకటేశ్వరరావు కోరినారు. ఇట్టి కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, కొక్కిరేణి గణపవరం సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శులు నందిగామ సైదులు, చందా వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.




# పశువు వైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య

మునగాల ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి): పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి అని వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య అన్నారు . మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో పశువు గాలి కుంటు వైద్య శిబిరాన్ని వైస్ ఎంపిపి కొల్లిశెట్టి బుచ్చి పాపయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు



గ్రామంలో పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు తప్పని సరిగా వేయించాలని రైతులకు సూచించారు. టీకాలను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్నదని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి పాడి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గోపాలమిత్ర సిబ్బంది మాతంగి సైదులు, నరేష్, పలువురు పాడి రైతులు పాల్గొన్నారు.

# జాతీయ పంచగవ్య వైద్యము,ఆర్గానిక్ వ్యవసాయం, ధ్యానంపై అవగాహన సదస్సు

పట్టణంలోని సాయిబాబా కళ్యాణ మండపం నందు ఏప్రిల్ 26,27,28 తేదీలలో జరుగు జాతీయ పంచగవ్య వైద్యము,ఆర్గానిక్ వ్యవసాయం, ధ్యానంపై పలు కార్యకలాపాలపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయుర్వేద వైదులు రంగాచార్యులు,ఆర్గానిక్ ఫామర్ ప్రసాద్,యోగ గురువు వెంకటేశ్వర్లు,మహేందర్ పాల్గొని మాట్లాడుతూ 26 27 28 తారీకుల్లో జరుగు కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా పంచగవ్య ప్రముఖ వైద్యులు శ్రీ శ్రీహరి కృష్ణ స్వామి వివిధ దేశాల నుండి రాష్ట్రాల నుండి ప్రముఖులు ఈక్కడికి విచ్చేస్తున్నారని అన్నారు.ప్రస్తుత కాలంలో మనం ఎదుర్కొంటున్న పలు ఆరోగ్య సమస్యల పరిష్కారం లో భాగంగా నాడీ వైద్యం, పంచగవ్య వైద్యం, స్టీమ్ బాత్, ప్రకృతి వ్యవసాయం, భయంకరమైన క్యాన్సర్, షుగర్, బీపి, చర్మ సమస్యలు, మానసిక సమస్యలు, పిల్లలు పుట్టక పోవడము వివిధ సమస్యల పరిష్కార దిశగా ఈ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి మూడు రోజులు విడిదితో పాటుగా భోజన సౌకర్యం



కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవనం డైరెక్టర్ బేతం రామాంజిరెడ్డి ,సామాజిక కార్యకర్త ఒరుగంటి నాగేశ్వరరావు , ప్రకృతి వ్యవసాయ రైతులు చందా ప్రసాద్, మహేందర్,రాము, నర్సింహారావు, వినోద్, రామిశెట్టి రమేష్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, త్రిపురమళ్ళ అంజయ్య ఇందిరాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

(నోట్)ఈ కార్యక్రమంలో పాల్గొనే వ్యక్తులు రిజిస్టర్ చేయించుట కొరకు బేతం రామాంజి రెడ్డి 8328250877




# అన్ని చెక్ పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం

**స్ట్రాంగ్ రూమ్ లో సిజింగ్ నగదు,బంగారం,వెండి ఇతర వస్తువులు.**

**బాధితులకు రసీదు అందించాలి.**

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు.**

సూర్యాపేట కలెక్టరేట్,ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి):లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని చెక్ పోస్ట్ లలో నిఘా పెంచామని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు.ఎఫ్.ఎస్.టి,అలాగే ఎస్ ఎస్ టి,పోలీస్,ఎక్సైజ్ టీములు నిరంతరం ముమ్మర తనిఖీలు చేస్తున్నాయని తెలిపారు.తనిఖీలలో స్వాధీనం చేసుకున్న నగదు,బంగారం,వెండి ఇతర సామగ్రి ని కలెక్టరేట్ లోని స్ట్రాంగ్ రూమ్ లో భద్ర పరిచి తదుపరి కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ సెల్ నుండి బాధితులు ఆధారాలు చూపితే తిరిగి అందచేయడం జరుగుతుందని తెలిపారు.అదేవిదంగా స్వాధీనం చేసుకున్న నగదు,బంగారం,వెండి ఇతర వస్తులకు తప్పకుండా రసీదు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. సోమవారం వరకు స్వాధీనం చేసుకున్న నగదు రూ.117.82 లక్షల రూపాయలు,7403 లీటర్ల మద్యం విలువ రూ. 29.35 లక్షలతో పాటు 10 వాహనాల విలువ 2.32 లక్షలు,అలాగే బంగారం,ఇతర ఆభరణాలు విలువ రూ.23.32 లక్షలు,ఇతర వస్తువుల విలువ 70.28 లక్షలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని సోమవారం వరకు వాటి విలువ రూ.243.09 లక్షలు ఉంటుందని తెలిపారు.పట్టుబడిన నగదు,బంగారం అలాగే ఇతర వస్తువులు సంబంధిత బాధితులు ఆధారాలు అందచేస్తే పరిశీలన తదుపరి అందచేస్తామని,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయనున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# అవగాహనతో పనిచేసి ఎన్నికలు సజావుగా నిర్వహించాలి

**ఎన్నికల విధులు, పోస్టల్ బ్యాలెట్ల పై పి ఓ, ఏ పి ఓ లకు శిక్షణ**
**ఆర్డీఓ శ్రీనివాసరావు**





మిర్యాలగూడ,ఏప్రిల్ 01, ( ప్రజా జ్యోతి ): రాబోయే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ సిబ్బంది అవగాహన పెంపొందించుకోవాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మిర్యాలగూడ ఆర్డీవో జి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పట్టణంలోని కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాలలో పి వో,ఏపీఓలకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ప్రకటించిన నియమ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత ఎన్నికల సిబ్బందిపై ఉందన్నారు. మాస్టర్ శిక్షకులు బాలు, గుడిపాటి కోటయ్య, అంబటి శ్రీను, రామచంద్ర, జనార్ధన్, గోవర్ధన్, సైదులు, వెంకట్ రెడ్డి, సైదిరెడ్డి లు ఎన్నికల్లోని వివిధ దశలకు సంబంధించిన నియమ నిబంధనలను సిబ్బందికి వివరించారు.

పోస్టల్ బ్యాలెట్ పై అవగాహన:- ఉద్యోగులు, ఎన్నికల విధులు నిర్వహించేవారు పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకునే విధానంపై, నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ముందుగా ఉద్యోగి ఎన్నికల విధుల ద్వారా పొందిన ఆర్డర్ కాఫీని ఫాం 12 కు జత చేసి తాను శిక్షణ పొందుతున్న కేంద్రంలో సంబంధిత రిటర్నింగ్ అధికారి కి దరఖాస్తు ఇవ్వవలసి ఉంటుందన్నారు. ఫామ్ 13ఏ అనగా అటెస్టేషన్ ఫామ్ ను గెజిటెడ్ అధికారి ద్వారా సంతకం చేయించాలి. దీనిలో ఓటరు యొక్క వివరాలు పొందుపరచబడి ఉంటాయని, అవి సక్రమంగా లేని పరిస్థితిలో ఓటు చెల్లుబాటు కాదన్నారు. అధికారి సంతకం పెట్టిన ఫామ్ ను 13సి కవర్లో ఉంచాలన్నారు. ఫామ్ 13బి అనగా బ్యాలెట్ పేపర్. ఈ బ్యాలెట్ పేపర్లో ఓటరు తన యొక్క ఓటును వినియోగించుకొని,దీనిని ప్రత్యేకమైనటువంటి కవర్లో పెట్టి,సీల్ చేసి దానిని కూడా 13 సి కవర్ నందు ఉంచాలన్నారు. ఫామ్ 13 డి ఇవి ఓటరు ఓటు హక్కు వినియోగించుకోవడానికి పాటించవలసిన నియమ నిబంధనలు పొందుపరచబడి ఉంటాయన్నారు. వీటిపై ప్రతి ఒక్క ఉద్యోగి అవగాహన పెంచుకొని పోస్టల్ బ్యాలెట్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ నోడల్ అధికారులు బాలాజీ నాయక్, జవహర్ లాల్, పలు మండలాల తహసిల్దార్లు,నాయబ్ తాహాసిల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఇంతి యాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో రెండవ రోజు రెండు లక్ష ల రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ

భువనగిరి,ఏప్రిల్ 1(ప్రజాజ్యోతి: రంజాన్ పవిత్ర మాస ఉపవాసా దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం,కుటుంబాల కు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో,రెండవ రోజు సోమవారం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ,జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్,ఇస్తి యాక్ అహ్మద్ ల,ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇస్లాంపూర్ మసీదు వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి,ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక మదర్ థెరిస్సా హైస్కూల్ కరస్పాండెంట్ సురేష్ కుమార్,మాట్లా డుతూ పవిత్ర,రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాల సంక్షేమాన్ని దృష్టియందుం చ ంగా నిత్య వసరాలు పంపిణీ చేస్తున్న ఇంతియాజ్,అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ లు,చేస్తున్న సామాజిక సేవలను గుర్తించి అభి నందించారు.భవిష్యత్తులో మరిన్ని,ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.దీనికి తమ వంతు,సహాయ సహకారాలు అందజేస్తామని పేర్కొన్నారు. అనంతరం,ఇంతియాజ్ మాట్లాడుతూ నిరుపేద ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏటా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్,సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ప్రతి ఏటాలాగే ఈసారి కూడ మేరాజ్ గ్రూప్ వారి సౌజన్యంతో ఇప్పటికే ఆదివారం రెండు లక్షల రూపాయల,విలువగల నిత్యవసర సరు కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అదే విధంగా సోమవారం రెండవ,విడతలో భాగంగా పట్టణంలోని పేద ముస్లిం కుటుంబాల కు ఒక్కొక్కరికి 3000.రూపాయల రంజాన్ తోఫా కిట్టును మరో రెండు లక్షల రూపాయల తో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందన్నారు . తమపై,ఎంతో నమ్మకంతో ప్రతి ఏటా భువనగిరి పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా నిత్యవసర సరుకులు అందజే స్తున్న,మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. పవిత్రమైన రంజాన్ మాసంలో పేదలను గుర్తించి వారికీ తమకు తోచిన సహాయం అందించాలన్నదే తమ లక్ష్య మన్నారు. ఈ కార్య క్రమంలో టీజేయు జిల్లా అధ్యక్షుడు ఎండి శానూర్ బాబా,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షు లు ఎండీఇస్తియాక్ అహ్మద్,సయ్యద్ రఫీఖ్ అహ్మద్,ఎండీ కామ్రాన్ హుస్సేన్,ఎండీ సలీం ఎండీ గయాజ్ అహ్మద్ ఎండీ సిరాజ్, ఎండీ మొఖ్తార్,అహ్మద్,ఆదిల్ రాషేద్,షకీల్,రెయ్యాన్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ అవార్డు గ్రహీత 'దాసి' చిత్ర దర్శకుడు సుదర్శన్ మృతి

**పలువురి సంతాపం, నేడు అంత్యక్రియలు**



మిర్యాలగూడ, ఏప్రిల్ 01,( ప్రజా జ్యోతి ): ప్రముఖ కళా సాహితివేత్త, చలనచిత్ర దర్శకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి సుదర్శన్(72) సోమవారం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు గుండెపోటుతో మరణించి నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సుదర్శన్ స్వగ్రామం మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం.తమ స్వగృహంలో సుదర్శన్ పార్థివ దేహం ప్రజల సందర్శనకై మంగళవారం రెండు గంటల వరకు ఉంచుతారని కుటుంబ సభ్యలు తెలిపారు. అనంతరం పార్థివ దేహాన్ని తాళ్లగడ్డ స్మశాన వాటికకు తరలిస్తారని తెలిపారు.

సుదర్శన్ మృతి పట్ల పలువురి సంతాపం:- దర్శకుడు సుదర్శన్ మృతి పట్ల పలువురు నగర ప్రముఖులు సంతాపం తెలియజేశారు. ఆయనతో తమకున్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడైన సుదర్శన్ ఎపిటీఎఫ్, డీటీఫ్ సంఘాలలో శేషు,రమణ చారీ , వహీదుల్ల ఖాన్ లతో కలిసి పని చేశారు. ఏపిటీఎఫ్, డీటీఫ్ లలో నాగార్జునసాగర్ పట్టణ శాఖ అధ్యక్షుడిగా,హాలియా మండల శాఖ అధ్యక్షులుగా చాలా కాలం పనిచేశారు. మిర్యాలగూడ పట్టణంలో భావ సారూప్యత గల వారితో కళామండలి స్థాపించి అనేక అభ్యుదయ నాటకాలు ప్రదర్శించారు. స్వగ్రామం చండూరు అయినప్పటికీ మిర్యాలగూడకి వలస వచ్చి స్థిరపడ్డారు.సినిమా రంగంలో మా భూమి నరసింగరావు బృందంలో వుండేవారు. మా భూమి, దాసి, హరివిల్లు సినిమాలకు పనిచేశారు. దాసి సినిమాకు జాతీయ స్థాయిలో రాష్ట్రపతి నుండి ఉత్తమ క్యాస్టూమ్ డిజైనర్ గా అవార్డు లభించింది. ఆ సినిమా పేరు ఆయన ఇంటి పేరుగా స్థిరపడ్డది. వార్త దినపత్రికలో సాగర్ రిపోర్టర్ గా కూడా పని చేశారు. సుదర్శన్ మంచి చిత్ర కారులు కూడా అనేక పుస్తకాలకు ముఖ చిత్రాలు వేశారు. రాష్ట్రంలోని అనేక దినపత్రిక లలో వారి శిష్యులు కార్టూనిస్ట్ లుగా వున్నారు. మకాం హైదరాబాద్ కి మార్చాలని, బహుముఖ ప్రజ్ఞ వెలుగులోకి వస్తుందని చెప్పినా పట్టించుకో లేదు. ఆయనకు డబ్బు సంపాదన మీద ధ్యాస వుండేది కాదని మిత్రులు జ్ఞాపకం చేసుకున్నారు. చరమాంకంలో మిర్యాలగూడ పట్టణంలోని తన పాత ఇంటికి చేరి అక్కడే స్వర్గస్థులైనారు. వారికి సంతానం లేక పోవడంతో సమీప బంధువుల కుమారున్ని పెంచుకున్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన సుదర్శన్ లేని లోటు తీర్చలేనిదని జర్నలిస్ట్ సంఘం నాయకులు జి. వెంకన్న, ఖాజా హామీదుద్దీన్, ఎండి. అస్లాం, ఎస్కె అయూబ్, నాజిమ్, లక్ష్మణ్, రాంప్రసాద్, మహేష్, మంద సైదులు, కిషోర్, మనోజ్, నాగచారీ లు అన్నారు.



# తాడ్వాయి ఎర్రచెరువులో చేపలు మృతి

**మృతికి గల కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్**

మునగాల ఏప్రిల్ 01 (ప్రజా జ్యోతి):- మునగాలజి మండల పరిధిలోని తాడ్వాయి శివారులోని ఎర్రచెరువులో గుర్తు తెలియని వ్యక్తులు విషప్రయోగం చేయడం తో మూడు నుంచి నాలుగు టన్నుల వరకు చేపలు మృతి చెందినట్లు తాడువాయి మత్స్య సహకార సొసైటీ కార్యదర్శి కోల ఉపేందర్ అన్నారు. దీనికి గల కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

# దొడ్డి కొమరయ్య జయంతిని జయప్రదం చేయండి



రాజపేట ఎప్రిల్ 1 (ప్రజా జ్యోతి) తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అమరజీవి దొడ్డి కొమరయ్య జయంతిని పురస్కరిం చుకొని ఏప్రిల్ 3న సెలవుదినంగా ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన రాజపేటలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నైజాములకు, నాజీలకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మొట్టమొదట రక్తం చిందించి తన ప్రాణాలను తృణప్రాణంగా త్యాగం చేసిన దొడ్డి కొమరయ్య జయంతిని ఈనెల 3 న రాజపేట మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది. కావున పార్టీలకతీతంగా, కులాల కతీతంగా హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆ మహనీయుని జయంతిని వాడవాడలా , గ్రామ గ్రామాన నిర్వహించి ఆ మహనీయుని జ్ఞాపకాలను నెమరు వేసుకోవాలని సమస్త ప్రజానీకానికి ఆయన పిలుపునిచ్చారు.

# సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల

**నీటి విడుదల చేసిన ఎన్నెస్పి అధికారులు**

నిడమనూరు,ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి): త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఎడమ కాలువకు సోమవారం సాయంత్రం నీటిని విడుదల చేసినట్లు ఎన్నెస్పి అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలోని పెద్దదేవులపల్లి, ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ ను నింపడానికి ఎడమకాల్వకు నీటి విడుదల చేసినట్లు తెలిపారు .ఈమేరకు ఎన్నెస్పి అధికారులకు ఎస్సీ కార్యాలయం నుంచి ఆదేశాలు జారీ చేయడంతో వెంటనే ఎడమ కాలువకు త్రాగు నీటి అవసరాల కోసం నీటిని విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మార్చిలోనే విడుదల చేయాల్సి ఉన్నా రైతులు పొలాలు ఉన్నందున తూముల వద్ద ట్యాంపరింగ్ కు పాల్పడే అవకాశం ఉండడంతో కొద్ది రోజుల్లో మాత్రమే నీటిని విడుదల చేసి నిలిపివేశారు. ఇప్పుడు వరికోతలు దాదాపు పూర్తికావడంతో పంటలకు ఇబ్బంది ఉండదని ప్రభుత్వం ఆలోచన చేసి నీటి విడుదల చేస్తున్ననట్లు తెలిసింది.



# వీగిన అవిశ్వాసం...నెగ్గిన ఎంపీపీ గుత్తా ఉమాదేవి..

**అవిశ్వాసానికి 8 మంది మాత్రమే హాజరు...**

**అవిశ్వాసం వీగిపోయింది.. ఆర్డీవో శేఖర్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 01, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ ) గుత్తా ఉమాదేవి పై ఎంపీటీసీలు పెట్టిన అవిశ్వాసం వీగిపోయింది. బీఆర్ఎస్ ఎంపీటీసీలు, నాయకులు ఎన్ని ఎత్తుగడలు వేసి అవిశ్వాసం పెట్టి పదవి నుంచి తప్పించాలని చూసినా ఓడించలేకపోయారు. అవిశ్వాసంలో ఎంపీపీగా మళ్లీ గుత్తా ఉమాదేవినే గెలిచి తన సత్తాను చాటుకున్నది. గత సంవత్సరం జులైలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి పై 11 మంది ఎంపీటీసీలు అవిశ్వాసం ప్రకటిస్తూ ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు. అప్పట్లో ఎంపీపీ గుత్తా ఉమాదేవి హైకోర్టు నుంచి స్టే ఆర్డర్ ను పొందారు. గత 15 రోజుల క్రితం అట్టి స్టే ఆర్డర్ ను హైకోర్టు కొట్టివేయడంతో ఏప్రిల్ 1న అవిశ్వాసం సమావేశం పెడుతూ ఆర్డిఓ శేఖర్ రెడ్డి నోటీసులు జారీ చేశారు. ఆ నోటీసు ప్రకారం సోమవారం నాడు చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి సంస్థాన్ నారాయణపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి పై అవిశ్వాస సమావేశం నిర్వహించారు. మండలంలో మొత్తము 13 మంది ఎంపీటీసీలు ఉండగా అందులో 8 మంది మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. చట్ట ప్రకారం అవిశ్వాసం నెగ్గాలంటే తొమ్మిది మంది ఎంపీటీసీల బలం అవసరం ఏర్పడింది. ఆర్డిఓ శేఖర్ రెడ్డి సమావేశాన్ని 11 గంటలకు ప్రారంభించి 12 గంటల వరకు వేచి చూసినా 8 మంది ఎంపీటీసీలు మాత్రమే సమావేశానికి హాజరయ్యారు. ఎంపీపీ గుత్తా ఉమాదేవి సహా మిగిలిన ఎంపీటీసీలు సమావేశానికి హాజరు కాలేదు. చట్ట ప్రకారం ఇచ్చిన సమయం ముగియగానే ఆర్డీవో శేఖర్ రెడ్డి అవిశ్వాసం వీగిపోయినట్లు హాజరైన ఎంపీటీసీలకు వివరించారు. అనంతరం మండల పరిషత్ ముందు విలేకరులతో ఆర్డిఓ మాట్లాడుతూ చట్ట ప్రకారం మొత్తం 13 మంది ఎంపీటీసీలకు గాను అవిశ్వాసానికి 8 మంది ఎంపీటీసీలు మాత్రమే హాజరు అయినందున వారు పెట్టిన అవిశ్వాసం వీగిపోయిందని ప్రకటించారు.

**అధికార పార్టీకి అనుకూలంగా ఆర్డిఓ పనిచేశాడు...**

**ఎంపీటీసీల ఆరోపణ**

అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఆర్డిఓ శేఖర్ రెడ్డి పని చేశారని బిఆర్ఎస్ పార్టీకి చెందిన 8 మంది ఎంపీటీసీలు విమర్శించారు. మొత్తం 13 మంది ఎంపీటీసీలలో ఒక ఎంపీటీసీ చనిపోయారన్నారు. మిగిలిన 12 మంది ఎంపీటీసీలలో 8 మంది ఎంపీటీసీలు అవిశ్వాసానికి అనుకూలంగా హాజరైనట్లు తెలిపారు. 8 మంది ఎంపీటీసీలు ఎంపీపీ కి వ్యతిరేకంగా ఓటు వేసినందున గుత్తా ఉమాదేవి ఎంపీపీ పదవిని కోల్పోతారని ఆరోపించారు. కానీ చట్ట విరుద్ధంగా ఆర్డిఓ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా పనిచేశారని, 9 మంది సభ్యులు ఉండాలని చెప్పడం సరి అయింది కాదని నినాదాలు చేశారు. కార్యాలయం నుంచి ఆర్డిఓ వెళ్లకుండా కొంతసేపు కారును అడ్డగించారు. గేటు బయట కూడా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆర్డీవో కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సమయంలో పోలీసులు జోక్యం చేసుకొని ఎంపీటీసీలను, బిఆర్ఎస్ నాయకులను పక్కకు తోసి ఆర్డీవో కారును పంపించారు.

## మునుగోడు నియోజకవర్గంలో ఎంపీపీల అవిశ్వాసాలలో...

# సంస్థాన్ నారాయణపురం ఎంపీపీని కాపాడుకున్న కాంగ్రెస్..

**పట్టు బిగిస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి...**

**మరో మారు ఓడిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 01, (ప్రజాజ్యోతి) : మునుగోడు నియోజకవర్గం లో జరుగుతున్న ఎంపీపీల అవిశ్వాసాలలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తన పట్టును నిలుపుకుంటూ వస్తున్నారు. మునుగో కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేస్తున్నారు. ఇదే సమయంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎంపీపీల విషయంలో మరోసారి ఓటమిపాలయ్యారని విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ పార్టీ నుంచి ముఖ్య నాయకులంతా ఇతర పార్టీలలోకి వలసలు పోతున్నారు. బిఆర్ఎస్ పార్టీ అష్ట కష్టాలలో ఉన్న సమయంలోనే ఎంపీపీల అవిశ్వాసాలలోనూ ఓటమి పాలు అవుతుండడం నాయకులను కార్యకర్తలను నిరాశలకు గురి చేస్తున్నదనే చెప్పవచ్చు. ఇటీవల జరిగిన మూడు మండలాల ఎంపీపీల అవిశ్వాసాలలో బిఆర్ఎస్ పార్టీకే చెందిన చండూరు, మర్రిగూడెం ఎంపీపీల పదవులను కోల్పోయారు. ఇక అత్యంత పకడ్బందీగా సంస్థాన్ నారాయణపురం మండల ఎంపీపీ పై పెట్టిన అవిశ్వాసంలోనూ బిఆర్ఎస్ పార్టీ సోమవారం ఓటమిపాలైంది. దీనితో సొంత మండలంలో నూ బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తన పట్టును నిలుపుకోలేక పోయారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఓవైపు రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోవడం, మునుగోడు లోను కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఓటమి పాలు కావడంతో నియోజకవర్గంలో ఆ పార్టీ రోజురోజుకు పట్టును కోల్పోతూ వస్తున్నది. మునుగోడు ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గత సంవత్సరం జూలైలో బిఆర్ఎస్ పార్టీకే చెందిన చండూరు, మర్రిగూడెం, సంస్థాన్ నారాయణపురం మండలాల ఎంపీపీలపై సొంత పార్టీ ఎంపీటీసీలనే ప్రోత్సహించి అవిశ్వాసాలను పెట్టించిన సంగతి బహిరంగ రహస్యమే. చండూరు, చౌటుప్పల్ మున్సిపాలిటీల చైర్మన్ ల పైన ఇదే విధానాన్ని కొనసాగించారు. మున్సిపాలిటీల చైర్మన్ ల విషయంలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం అవిశ్వాసాలను నిలిపివేసింది. కానీ ఎంపీపీలపై అవిశ్వాసాలను కొనసాగించింది. అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీకే ఎక్కువమంది ఎంపీపీలు మున్సిపల్ చైర్మన్లు ఎన్నికయ్యారు. కానీ స్థానిక ఎమ్మెల్యేలకు ఎంపీపీలకు మున్సిపల్ చైర్మన్ లకు మధ్య సఖ్యత లేని చోట్ల అవిశ్వాసాలను అప్పటి సొంత పార్టీ ఎమ్మెల్యేలే రాష్ట్రవ్యాప్తంగా ప్రోత్సహించారు. అందులో భాగంగానే మునుగోడు నియోజకవర్గంలో నూ ముగ్గురు ఎంపీపీలపై అవిశ్వాసం పెట్టారు. మునుగోడు ఉప ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి టికెట్ ఇవ్వద్దని పలువురు ఎంపీపీలు , జెడ్పిటీసీలు, మున్సిపల్ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు అప్పట్లో అధిష్టానానికి ఫిర్యాదులు చేశారు. అ ఉప ఎన్నికల్లో గెలిచే అవసరం బిఆర్ఎస్ కు ఉన్నందున అసమ్మతి నాయకులందరినీ మంత్రులే స్వయంగా బుజ్జగించి ఎన్నికల్లో పని చేయించుకున్నారు. ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తనకు టిక్కెట్ రాకుండా వ్యతిరేకించిన వారందరిపై కక్ష కట్టారు. ఆర్థికంగా, రాజకీయంగా దెబ్బతీయడానికి అవిశ్వాసాలను ప్రోత్సహించారు. దీనితో సాధారణ ఎన్నికలకు ముందు పలువురు బిఆర్ఎస్ అసమ్మతి నేతలు తమ అనుచరులతో ప్రస్తుత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వెళ్లిపోయిన ముఖ్యమైన నాయకులంతా ఆ ఎన్నికల్లో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఓటమికి ప్రధాన కారణమయ్యారని పలువురు వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగానే వలసలతో అతలాకుతలం అవుతున్న బిఆర్ఎస్ పార్టీ కి మునుగోడు నియోజకవర్గం లో రానున్న రోజుల్లో మనగడ ప్రశ్నార్థకంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయని ప్రజలు భావిస్తున్నారు.

# రైతులు ఇబ్బంది పడకుండా అన్ని ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూడాలి**

**ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన త్వరితగతిన పూర్తి చేయాలి**

**ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలి– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ శాంతి కుమారి**




నల్లగొండ ఏప్రిల్ 01(ప్రజాజ్యోతి): అన్ని ప్రాంతాలలో యసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. సోమవారం ఆమె హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం తాగునీరు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై వీడియో కాన్ఫెరెన్స్ నిర్వహించారు. యాసంగి ధాన్యం కొనుగోలుకు గాను అవసరమైన చోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, అవసరమైతే వీటిని పెంచాలని సి ఎస్ తెలిపారు. ఒకవైపు ధాన్యం కొనుగోలు తో పాటు, మరో వైపు 2023–24 వానాకాలం సీఎంఆర్ లక్ష్యాన్ని సాధించాలని చెప్పారు. రిజర్వాయర్లు నిండుకోవడం, భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో పట్టణాలు, గ్రామాలు మారుమూల గిరిజన ప్రాంతాలలో ఎటువంటి తాగునీటి సమస్య రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తాగునీటి ఎద్దడిని ఎదుర్కొవడానికి సిద్ధంగా ఉండాలని తాగు నీటి సమస్య పరిష్కారం కోసం వేసవి కార్యాచరణ ప్రణాళిక తయారుచేసుకుని మండల స్థాయి గ్రామస్థాయి, వార్డు స్థాయిల్లో ప్రత్యేక అధికారులను నియమించి తాగునీటి సమస్య రాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని చేయాలని సూచించారు. తాగునీటి ఎద్దడి ప్రాంతాలను గుర్తించి వాటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. మిషన్ భగీరథ నీటి తో పాటు, స్థానికంగా వనరులను ఉపయోగించుకొని తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు. రాబోయే రెండు నెలలు ప్రత్యేకమైన ప్రణాళికతో ఎటువంటి తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను త్వరితగతిన పూర్తి చేయాలని చిన్న చిన్న పనులైన మరుగుదొడ్ల మరమ్మతు, విద్యుత్, పాఠశాల బోర్డులు, తలుపులు కిటికీల లాంటి పనులను త్వరితగతిన పూర్తి చేసి పాఠశాలల ప్రారంభానికి సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఈ పనుల కోసం మండల స్థాయిలో వర్క్ షాప్స్ నిర్వహించాలని, చిన్న చిన్న పనులు పూర్తి చేసిన తర్వాత పెద్ద పనులు చేపట్టాలని, జూన్ 10 వరకు ఈ పనులన్నీ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గత వేసవి కంటే ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా పెరుగుతున్న నేపథ్యంలోప్రజలను వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తం చేయాలని వడదెబ్బ తగలకుండా అవగాహన కల్పించాలని, జిల్లా స్థాయిలో ఒక టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్స్ లలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఆశ వర్కర్ల ద్వారా ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ చేయాలని చెప్పారు. ఏ సమయంలో బయటకు వెళ్లాలి . తప్పనిసరి బయటికి వెళ్తే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయాలపై ప్రజల్లో అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనతో పాటు, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, డి ఆర్ డి ఏ పి డి నాగిరెడ్డి, డిపివో మురళి, డి ఎస్ ఓ వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్, విద్యాశాఖ, మెడికల్ అండ్ హెల్త్ అధికారులు తదితరులుపాల్గొన్నారు.

